


పెద్ద అంబర్ పెట్ డివిజన్ , కుంట్లురు డివిజన్ లో పని చేస్తున్న కార్మికులకు గత 4 నెలలుగా ఊడ్చే చీపురు కట్టలు ఇవ్వకపోవడం వలన కార్మికులు కొనుగోలు చేసి రోడ్డులు ఉడుస్తున్నారని, అధికారులు 4నెలలుగా పట్టించుకోవడం లేదని సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహా అన్నారు. పెండింగ్ లొ ఉన్నా చీపిరి కట్టలను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు గుండె శివ, వరకాల బల్ రాజు వర్కర్లు మైసయ్య మహిళలు పాల్గొన్నారు. -(దశ, పెద్ద అంబర్ పేట )

# ప్రజా పాలన: "ప్రజల" చెంతకు.. "ప్రగతి" పంతం!



❖ *99 రోజుల ప్రణాళిక.. సమస్యల పరిష్కారానికి ఇదే "సరైన వేళ" పాలకుర్తి శ్రీకాంత్*

**దశ, తుంగతుర్తి:** పాలన అంటే కేవలం సచివాలయాలకే పరిమితం కాదని, అది సామాన్యుడి గడప తొక్కడమే అసలైన ప్రజాస్వామ్యమని రాష్ట్ర ప్రభుత్వం నిరూపిస్తోంది. ఇందులో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల సుదీర్ఘ కార్యాచరణ ఇప్పుడు పల్లెల్లో సరికొత్త చైతన్యాన్ని నింపుతోంది. బుధవారం నాడు తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో నిర్వహించిన సభలో సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ పాల్గొని, ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు వివరించారు.
ప్రగతి పథంలో పది వారాల ప్రయాణం: ఈ 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ప్రతి వారం ఒక ప్రత్యేక విభాగాన్ని ఎంచుకుని 'వారోత్సవాలు' నిర్వహిస్తోంది. కేవలం కాగితాల మీద పథకాలు కాకుండా, క్షేత్రస్థాయిలో మార్పు రావాలనే పంతంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.
పరిశుభ్రతే ప్రాణం: గ్రామాల్లో అపరిశుభ్రతను తొలగించి, రోగాల బారి నుండి ప్రజలను కాపాడటం.
మత్తుపై సమరం: యువత భవిష్యత్తును చిదిమేస్తున్న గంజాయి, డ్రగ్స్ వంటి సామాజిక మహమ్మారులను గ్రామాల నుండి తరిమికొట్టడం.
తక్షణ పరిష్కారం: ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న స్థానిక సమస్యలను గుర్తించి, అక్కడికక్కడే పరిష్కార మార్గాలను చూపడం. ఈ ప్రగతి యజ్ఞంలో సర్పంచ్ స్థాయి నుండి ఎమ్మెల్యే, ఎంపీల వరకు ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడం విశేషం. మండల, పట్టణ కేంద్రాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లు మరియు ఎగ్జిబిషన్లు ప్రజలకు దిశానిర్దేశం చేస్తున్నాయి. "ప్రభుత్వం మీ వద్దకే వచ్చింది.. మీ సమస్యలను ధైర్యంగా విన్నవించుకోండి" అని శ్రీకాంత్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, గ్రామ సర్పంచ్ చిలుకల వెంకన్న మంజుల, ఇతర నాయకులు గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, పాక ఉపేందర్, మాగి శంకర్, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, సిరిపంగి రాధ తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ నెలాఖరు వరకు ఎస్ఆర్ఎస్పి నీళ్లు విడుదల చేయాలంటూ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన; బీఆర్ఎస్ శ్రేణులు

**దశ, తుంగతుర్తి:** ఎస్ఆర్ఎస్పి జలాలు ఈ నెల 3వ తారీకు వరకే చివరి విడత నీటి విడుదల పూర్తి అవుతుందని ఇరిగేషన్ అధికారులు ప్రకటించడం తోతుంగతుర్తి మండలం లో రెండువేల ఎకరాల వరి పంట ఎండిపోతుందని. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ఏప్రిల్ నెలాఖరు వరకు నీటి విడుదల చేయాలని. మండల తహసీల్దార్ కు బీఆర్ఎస్ శ్రేణులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య మాట్లాడుతూ... ప్రభుత్వం నీటి విడుదల ఆలస్యంగా విడుదల చేయడం వలన రైతులు లేటుగా నాట్లు వేశారని. వాటిని కాపాడేవిధంగా నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించకుంటే ప్రజాపాలన.. సమావేశాల్లో రైతాంగం ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో brs జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,మండలనాయకులు. తునికిసాయిలు,గోపగాని రమేష్ ,తడకమళ్ళ రవికుమార్, సోమనర్సయ్య , మాతంగి కర్ణాకర్ వెంకటయ్య, వెంకటేష్ ,సాయికిరణ్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ..



**దశ, ఓయూ :**శ్రీ అయ్యప్ప స్వామి జన్మదినం (ఉత్తర నక్షత్రం) సందర్భంగా బౌద్ధనగర్ రామాలయం లో శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ జరిగింది. ఈ పడి పూజలో టిడిపి తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రామాలయం ఆలయ చైర్మెన్ భరద్వాజ్ , బౌద్ధనగర్ డివిజన్ టిడిపి అధ్యక్షులు గరిగె ప్రవీణ్ కుమార్ , వేణు, రాము , చెర్రీ ,గుణ , రాజు , గోపి ,నవీన్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ అఫిలియేషన్ లేకుండా అడ్మిషన్లు

❖ *రిజిస్ట్రార్ జి. నరేష్ రెడ్డి కు వినతిపత్రం..*



**దశ, ఓయూ:** ఉస్మానియా విశ్వవిద్యాలయ అఫిలియేషన్ లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఆదిత్య డిగ్రీ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని, ADAT2026 మెరిట్ టెస్ట్ పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్న ఆదిత్య డిగ్రీ కళాశాలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ జి. నరేష్ రెడ్డి కు వినతిపత్రం అందజేశారు.



## ఆరేళ్ల తర్వాత భారత్‌కు ఇరాన్ ముడి చమురు

❖ *గుజరాత్ తీరానికి చేరుకోనున్న ఆయిల్ ట్యాంకర్*

**దశ, ఇరాన్:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ ముడి చమురుపై అమెరికా ఆంక్షలను సడలించడంతో, సుమారు ఆరేళ్ల విరామం తర్వాత ఇరాన్ నుండి భారత్‌కు చమురు దిగుమతులు పునఃప్రారంభమయ్యాయి. ఇరాన్ నుంచి బయలుదేరిన ఒక భారీ ఆయిల్ ట్యాంకర్ త్వరలోనే భారత తీరానికి చేరుకోనుంది. ప్రముఖ డేటా ఇంటెలిజెన్స్ సంస్థ 'క్లెప్లర్' వెల్లడించిన వివరాల ప్రకారం.. మార్చి 4వ తేదీన ఇరాన్‌లోని ఖర్గ్ ద్వీపం వద్ద ఈ ట్యాంకర్‌లో చమురును లోడ్ చేశారు. సుమారు 6 లక్షల బ్యారెళ్ల ముడి చమురుతో కూడిన ఈ నౌక, ఏప్రిల్ 4న గుజరాత్‌లోని వాడినార్ పోర్టుకు చేరుకోనుంది. 2019లో ఇరాన్‌పై అమెరికా కఠిన ఆంక్షలు విధించిన తర్వాత, భారత్‌కు ఇరాన్ చమురు రావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఒకప్పుడు భారతదేశానికి ఇరాన్ ప్రధాన చమురు సరఫరాదారుగా ఉండేది. భారత మొత్తం చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా దాదాపు 11.5 శాతంగా ఉండేది. అయితే అంతర్జాతీయ రాజకీయ సమీకరణాల వల్ల గత కొన్నేళ్లుగా ఈ దిగుమతులు నిలిచిపోయాయి.

## పేద ఆర్యవైశ్యుల కొరకు కర్మ కాండ వైకుంఠ భవన్



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్రన్న కుంట బజార్ లో నాగులమ్మ గుడి వెనుక భాగం లో పేద ఆర్యవైశ్యులు మరణిస్తే వారి ఖర్మ కాండల కొరకు బుదవారం పట్టణ ఆర్య వైశ్య మహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి కలకోట లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మిత్రులు కొనుగోలు కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్య వైశ్య మహాసభ నాయకులు మాట్లాడుతూ అగ్ర కుల ఆర్యవైశ్యులలో కూడా ఎంతో మంది పేద ఆర్యవైశ్యులు ఉన్నారని, సొంత ఇండ్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ జీవనాన్ని కొనసాగుతున్నారని తెలిపారు. కుటుంబ సభ్యులలో ఎవరైనా మరణిస్తే అద్దె యజమానులు దహన సంస్కారాలకు అంగీకరించక పోవడంతో ఎన్నో ఇబ్బందులకు గురై తున్నారని, వారి కొరకు వైకుంఠ కర్మకాండ భవన్ నిర్మించినట్లు ఐతే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఆధ్యాత్మిక, సమాజ సేవ,దాన ధర్మాల్లో ముందు ఉండే ఆర్యవైశ్యులు పేద ఆర్య వైశ్యుల కొరకు నిర్మించే ఈ భవన్ కు సహరించాలని తెలిపారు. త్వరలో త్వరలో పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులతో చర్చించి శంకుస్థాపన కార్యక్రమానికి ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.స్థలం పరిశీలించిన వారిలో జిల్లా ఆర్య వైశ్య మహా సభ మాజీ యువజన సంఘం అధ్యక్షుడు మీలా వంశీ ఉపాధ్యక్షులు బిక్కుమల్ల కృష్ణ, రాచకొండ శ్రీనివాస్,బచ్చు పురుషోత్తం, పట్టణ ఆర్యవైశ్య మహాసభ మాజీ కన్వీనర్ కుక్కడపు శ్రీనివాస్, వెంపటి శబరినాథ్, కంద గట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ జన్మదిన వేడుకలు..





❖ *విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేసిన ఓయూ జెఏసి చైర్మన్ కొత్తపల్లి తిరుపతి..*

**దశ, ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పుట్టినరోజు వేడుకలను ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఓయూ సోషియాలజీ ప్రొఫెసర్ రామ్ షెఫర్డ్, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోమ భావన గౌడ్,తెలంగాణ బహుజన సంఘం అధ్యక్షులు వేల్పుల సంజయ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మెటీరియల్ ను పంపిణీ చేశారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కను నాటారు మరియు అన్నదానం కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఓయూ అభివృద్ధిలో అడ్లూరి లక్ష్మణ్ పాత్రను కొత్తపల్లి తిరుపతి కొనియాడారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, భీమ్ రావు నాయక్, రాజేందర్, చరణ్, అరుణ్, బరిగెల రాజు, చందు, ప్రవీణ్, రమేష్, కరుణాకర్, ప్రణయ్, శ్రీను, మల్లికార్జున్, శేఖర్, నరేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలు విజయవంతం చేయాలి

❖ *జిల్లా కలెక్టర్ అంకిత్*




**దశ, భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలులో భాగంగా గ్రామ సభలను విజయవంతగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు, మున్సిపల్ పట్టణాల్లో వార్డు సభలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సభలకు హాజరయ్యే ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సభల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను గ్రామ, వార్డు స్థాయిలో ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం ప్రతి శాఖ తమకు సంబంధించిన పథకాలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి ప్రజలకు వివరించాలని చెప్పారు. సభలు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా షామియానాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి గర్భిణులు, చిన్నారులకు వైద్య పరీక్షలు చేయాలని సూచించారు. విద్యాశాఖ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, వ్యవసాయ శాఖ రైతులకు లాభదాయక పంటలు, ఉద్యాన పంటలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి జిల్లాలో వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సభలను విజయవంతం చేయడం ద్వారా ప్రజల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం చూపడం ముఖ్య లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు సభలకు సమయానికి హాజరై స్థానిక సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.